సంపుటి :02 సంచిక :73 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 01, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 27

గరిష్ఠం : 37

## కాజీపేట ఏసీపీ బదిలీ

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట ఏసీపీ పి తిరుమల్ బదిలీ అయ్యారు. ఆయన్ను హైడ్రా డీఎస్పీగా బదిలీ చేస్తూ గురువారం డీజీపీ ఉత్తర్వులు విడుదల చేశారు. తిరుమల్ స్థానంలో కాజీపేట ఏసీపీగా ఎవరి నియామకం జరగలేదు.


- అక్షరదర్బార్, హనుమకొండ

## కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ
- వరంగల్ లక్ష్మీపురం మార్కెట్ లో మేడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి

> 04





# ఆ ఇంజనీర్లు ముదుర్లు!



**కోల్ ప్లాంట్ లో కొందరు 15, మరికొందరు 10 ఏళ్లకుపైగా విధులు**

- పదోన్నతి పొందినా దర్జాగా ఇక్కడే కొలువు
- స్వప్రయోజనాలే లక్ష్యంగా తగ్గేదేలే అనే రీతిలో ముందుకు
- విద్యుదుత్పత్తి సంస్థకు పెద్ద మొత్తంలో నష్టం కలిగిస్తున్న వైనం
- అదనపు ఆదాయంతో సమకూర్చుకుంటున్న రూ.కోట్ల ఆస్తులు
- పలువురిపై ఆరోపణలు.. ఉన్నతాధికారుల విచారణ
- భూపాలపల్లి చెల్పూర్ వద్ద గల కేటీపీపీలో ఇదీ పరిస్థితి

> 02

భూపాలపల్లి చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ)లో నియమితులైన పలువురు ఇంజనీర్లు సుదీర్ఘకాలం నుంచి ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. కొందరు అసిస్టెంట్ ఇంజనీర్ గా వచ్చి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ), మరికొందరు ఏడిఈగా వచ్చి డివిజనల్ ఇంజనీర్ (డీఈ)గా కేటీపీపీలోనే పదోన్నతి పొందారు. ప్రమోషన్ వచ్చినా మరో చోటికి వెళ్లకుండా తమ పలుకుబడిని ఉపయోగించి దశాబ్దానికి పైగా ఈ ప్లాంటులో పాతుకుపోయారు. కేటీపీపీని అడ్డాగా చేసుకుని మహా ముదుర్లు అనిపించుకుంటున్నారు. తమపై వచ్చిన అనేక ఆరోపణలపై విచారణ జరిగినా గాని బదిలీ, సస్పెన్షన్ వంటి చర్యలు లేకపోవడంతో తగ్గేదేలే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇంకేముంది తమదైన శైలిలో రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ (జెన్ కో) సొమ్మును అందిన కాడికి నొక్కేస్తున్నారు. కేటీపీపీలోని వివిధ విభాగాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

- అక్షరదర్బార్, వరంగల్

మేడే రోజు

## కార్మికుల వెట్టిచాకిరి

- మహదేవపూర్ లో పారిశుధ్య కార్మికులతో పనులు
- మండిపడుతున్న కార్మిక సంఘాలు

> 02



పనిచేస్తున్న కార్మికులు

## కర్రెగుట్టలో కగార్ ఆపరేషన్ ఆపాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు తాటి నాగరాజు

> 05





## నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- రైతులను ఇబ్బందికి గురి చేస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా
- ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

> 03





## పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలి

> 05

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగేలా చర్యలు చేపట్టాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



# మండల టాపర్స్ కు మంత్రి సన్మానం

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: పదవ తరగతి ఫలితాల్లో మండలంలో టాపర్స్ గా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపురం పాఠశాలలో గుడిమెట్ల లిఖిత 570 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, సీహెచ్ లక్ష్మీప్రసన్న, ఎస్ శ్రీజల్ 569 మార్కులతో ద్వితీయ స్థానంలో, టీ రోహిత్ 553 మార్కులతో తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను గురువారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమం శాఖ మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి మండలంలో టాపర్లుగా నిలిచినందుకు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఇంకా ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యతోనే సమాజంలో ఏదైనా సాధించవచ్చని, కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు మంచి పేరు తీసుకు రావాలని మంత్రి కోరారు. విద్యార్థులు టాపర్స్ గా నిలిచేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొల్లే శ్రీనివాస్, సీహెచ్ శేష నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







## మేడే రోజు కార్మికుల

# వెట్టిచాకిరి

- మహదేవపూర్ లో కార్మికులతో పనులు
- మండిపడుతున్న కార్మిక సంఘాలు

అక్షరదర్బార్,కాటారం : ఓవైపు ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల దినోత్సవంగా నేడు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటుండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలో మాత్రం కార్మికులతో అధికారులు గొడ్డుచాకిరి చేయించిన తీరు విమర్శలకు తావిస్తుంది.మేడేను ప్రపంచ దేశాలు పాటిస్తుండగా అందుకు విరుద్ధంగా మహదేవపూర్లో మాత్రం పారిశుద్ధ్య కార్మికులతో సంబంధిత అధికారులు వెట్టి చాకిరి చేయించారు.ఉదయం 9 గంటల నుండి మొదలుపెడితే సాయంత్రం 6 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు పనులు చేయసాగారు.దీంతో పొద్దంతా తిండీతిప్పలు మానేసీ పారిశుద్ధ్య కార్మికులు శ్రమించడం అక్కడున్న స్థానికులను కలిచివేసింది.మేడే రోజు వారిని గౌరవించేది పోయి ఈ వెట్టి చాకిరేంటని మహదేవపూర్ లోని స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మేడేకు కార్మికులకు విశ్రాంతినివ్వాలనే కనీస విజ్ఞతను మర్చిన సదరు సంబంధిత అధికారులు చాకిరి చేయించడంపై సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. దీనిపై మహదేవపూర్ పంచాయితీ కార్యదర్శి కల్పనను వివరణ కోరగా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన ఉన్న నేపథ్యంలోనే పనులు చేపించామని వెల్లడించడం గమనార్హం.

### కార్మికులను అగౌరపర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
### :డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్



మేడే రోజున కార్మికుల శ్రమకు విశ్రాంతినివ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తూ అగౌరపర్చిన సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి. మహదేవపూర్లో అధికారులు కార్మికుల శ్రమను దోచుకుంటున్న తీరు మరీ దారుణం.మేడే రోజు వెట్టి చాకిరి చేయించడం కార్మికులకు జరిగిన అవమానంగా దీన్ని భావిస్తున్నాం.కార్మికులపై చిన్నచూపుతోనే మేడే రోజు పనులు చేయిస్తున్నట్లుగా సమాచారం అందింది.ఈ ఘటనపై కార్మిక సంఘులాలను ఏకం చేసి అధికారులపై చర్యలు తీసుకునేదాక పోరాడుతాం.



## ఆ ఇంజనీర్లు

# ముదుర్లు!

- కోల్ ప్లాంట్ లో కొందరు 15, మరికొందరు 10 ఏళ్లకుపైగా విధులు
- పదోన్నతి పొందినా దర్జాగా ఇక్కడే కొలువు
- స్వప్రయోజనాలే లక్ష్యంగా తగ్గేదేలే అనే రీతిలో ముందుకు
- విద్యుదుత్పత్తి సంస్థకు పెద్ద మొత్తంలో నష్టం కలిగిస్తున్న వైనం
- అదనపు ఆదాయంతో సమకూర్చుకుంటున్న రూ.కోట్ల ఆస్తులు
- పలువురిపై ఆరోపణలు.. ఉన్నతాధికారుల విచారణ
- భూపాలపల్లి చెల్పూర్ వద్ద గల కేటీపీపీలో ఇదీ పరిస్థితి

అక్షరదర్బార్, వరంగల్ : భూపాలపల్లి చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ)లో నియమితులైన పలువురు ఇంజనీర్లు సుదీర్ఘకాలం నుంచి ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. కొందరు అసిస్టెంట్ ఇంజనీర్ గా వచ్చి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ), మరికొందరు ఏడిఈగా వచ్చి డివిజనల్ ఇంజనీర్ (డీఈ)గా కేటీపీలోనే పదోన్నతి పొందారు. ప్రమోషన్ వచ్చినా మరో చోటికి వెళ్లకుండా తమ పలుకుబడిని ఉపయోగించి దశాబ్దానికి పైగా ఈ ప్లాంటులో పాతుకుపోయారు. కేటీపీపీని అడ్డాగా చేసుకుని మహా ముదుర్లు అనిపించుకుంటున్నారు. తమపై వచ్చిన అనేక ఆరోపణలపై విచారణ జరిగినా గాని బదిలీ, సస్పెన్షన్ వంటి చర్యలు లేకపోవడంతో తగ్గేదేలే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇంకేముంది తమదైన శైలిలో రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ (జెన్ కో) సొమ్మును అందిన కాడికి నొక్కేస్తున్నారు. కేటీపీపీలోని వివిధ విభాగాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

### - కోల్ ప్లాంట్ లో...

కేటీపీలో కీలకమైన విభాగాల్లో కోల్ ప్లాంట్ ఒకటి. ఈ కోల్ ప్లాంట్ లో కేటీపీపీ నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైనప్పటినుంచి కొందరు ఇంజినీర్లు పనిచేస్తున్నారు. 2007లో కేటీపీపీ నిర్మాణం జరిగినప్పటికీ 2009 నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి కావటం మొదలైంది. ఇక్కడి కోల్ ప్లాంట్ లో ప్రస్తుతం ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న నజీరుద్దీన్ ప్లాంట్ లో విద్యుత్తు ఉత్పత్తి ఆరంభమైనప్పటి నుంచి పనిచేస్తున్నారు. కోల్ ప్లాంటులో డోజర్లు, డీజిల్ బంకు నిర్వహణను ఈయనే పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. ప్లాంట్ కు వచ్చిన కోల్ ను నజీరుద్దీన్ ఆధ్వర్యంలోనే డోజర్లు నెట్టుతున్నట్లు సమాచారం. డీజిల్ బంక్ కూడా తన ఆధ్వర్యంలోనే పనిచేస్తున్నందున తన వాహనానికి కూడా అవసరమైన డీజిల్ ను ఈ బంకు నుంచే అక్రమంగా వినియోగిస్తున్నారనే ఆరోపణ ఉంది. దాదాపు 15 ఏళ్ల నుంచి ఈ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న నజీరుద్దీన్ కు ఇప్పటివరకు స్థాన చలనం లేదు. ఇక్కడి కోల్ ప్లాంట్ డీఈ చందన్ సింగ్, ఏడీఈ సుజిత్ తో పాటు మరికొందరు ఇంజనీర్లదీ ఇదే పరిస్థితి. ఏడీఈగా వచ్చిన చందన్ సింగ్ డీఈ, ఏఈగా వచ్చిన సుజిత్ ఏడీఈగా ఇక్కడే పదోన్నతి పొందినట్లు తెలిసింది. మల్హార్ మండలంలోని తాడిచర్ల ఓపెన్ కాస్ట్ తో పాటు సింగరేణి బొగ్గు గనుల నుంచి కేటీపీపీకి వస్తున్న బొగ్గు పరిశీలన, కోల్ చేంజ్ లో సదర్ ఇంజనీర్లు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. దశాబ్దానికిపైగా ఇక్కడ పనిచేస్తున్న చందన్ సింగ్, సుజిత్, ఇతర ఇంజనీర్లు కొందరు పదోన్నతులు పొందారే కానీ.. బదిలీ కాకపోవడం గమనార్హం.

## ఆరోపణలు.. విచారణ

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, కేటీపీ కోలు ప్లాంటుకు వచ్చిన బొగ్గును పరిశీలించడంలో నిబంధనలు పాటించలేదనే ఆరోపణలపై ఇటీవల జెన్ కో యాజమాన్యం విచారణ జరిపినట్లు తెలిసింది. కోల్ ప్లాంటులో సుదీర్ఘకాలం నుంచి విధులు నిర్వహిస్తున్న సదరు ఒకరిద్దరు ఇంజనీర్లపై ఈ ఆరోపణలు వచ్చిన దరిమిలా కొద్ది రోజుల క్రితం జనకో సీఎండీ కేటీపీపీని సందర్శించారు. విధి నిర్వహణలో ఇంజనీర్లు అక్రమాలకు పాల్పడ్డారని, నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై స్థానిక ఉన్నతాధికాలతో సమీక్ష జరిపారు. బాధ్యులైన కోల్ ప్లాంట్ ఇంజనీర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. గతంలో కూడా ఇలాగే వ్యవహరించి సదరు ఇంజనీర్లు జెన్ కోకు పెద్ద మొత్తంలో ఆర్థికంగా నష్టం కలిగించినట్లు సమాచారం. ఇలాంటి ఇంజనీర్లు స్థానచలనం లేకుండా చాలా కాలంగా ఇక్కడే తిష్ట వేయడం ఇపుడు చర్చనీయాంశమైంది. తాజాగా జెన్ కో సీఎండీగా నియామకమైన హరీష్ కేటీపీపీలో తిష్ట వేసిన ఇంజనీర్ల వ్యవహార శైలిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అంతేకాదు కేటీపీపీలో అవినీతి, అక్రమాలతో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకొని పెద్ద మొత్తంలో రూ.కోట్ల ఆస్తులు కూడబెట్టిన కొందరు ఇంజనీర్ల వ్యవహారంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు నజర్ వేస్తారో వేచి చూడాలి. రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

## కళ్యాణ చెక్కుల పంపిణీ

అక్షర దర్బార్ మొగుళ్లపల్లి: మొగుళ్ళ పల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇరవై ఆరు మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఎంద్ర సత్యనారాయణ రావు గురువారం పంపిణీ చేశారు. తహసిల్దార్ జె సునీత ఎంపీడీవో సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆకుతోట కుమార స్వామి నాయకులు తక్కలపల్లి రాజు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ టౌన్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్ ఆర్ ఐ శివ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాజీపేట ఏసీపీ బదిలీ

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట ఏసీపీ పి తిరుమల్ బదిలీ అయ్యారు. ఆయన్ను హైడ్రా డీఎస్పీగా బదిలీ చేస్తూ గురువారం డీజీపీ ఉత్తర్వులు విడుదల చేశారు. తిరుమల్ స్థానంలో కాజీపేట ఏసీపీగా ఎవరి నియామకం జరగలేదు.

# దళారులను నమ్మి మోసపోవద్దు



**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్,రేగొండ/గోరికొత్తపల్లి: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలాల్లోని భాగిర్తిపేట, దుంపిళ్లపల్లి, గూడెపల్లి, కాకర్లపల్లి, పొనగండ్ల, పోచంపల్లి, రంగయ్యపల్లి, రేపాకపల్లి, రేపాక, కనిపర్తి, రాయపల్లి, చెన్నాపూర్, చిన్నకోడెపాక, రాజక్కపల్లి, కొత్తపల్లిగోరి, సుల్తాన్పూర్, తిరుమలగిరి గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రామన్నగూడెం క్రాస్ రోడ్డులో అకాల వర్షాలతో దెబ్బతిన్న అరటి తోటను పరిశీలించారు. గూడేపల్లి, తిరుమలగిరి గ్రామాల్లో ఈదురుగాలులతో దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు.



# కులగణన చారిత్రక నిర్ణయం..

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్**



అక్షర దర్బార్, పరకాల : కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేస్తామని ప్రకటించడం చారిత్రక నిర్ణయమని పరకాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో చివరి కులగణన 1931లో జరిగిందని ఆ తర్వాత బీజేపీ ప్రభుత్వం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. కులగణనతో దేశంలోని బీసీ సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో సమానత్వం లభిస్తుందని, కుల గణన చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# డీపీవోగా వీరభద్రయ్య బాధ్యతలు స్వీకరణ

అక్షర దర్బార్ భూపాలపల్లి : జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయగా, ఆయన స్థానంలో డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్యకు బాధ్యతలు అప్పగించారు. నూతన జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీరభద్రయ్య గురువారం కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- కార్యకర్త కుటుంబానికి రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

అక్షర దర్బార్, తొర్రూరు : కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పిండి యాకయ్య ఇటీవల మరణించారు. ఆయన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో మంజూరైన రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తలు ఇబ్బంది పడకూడదనే ముందు చూపుతో పార్టీ అధినేత కేసీఆర్ దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం కోసం ఇన్సూరెన్స్ కల్పించారని అన్నారు.




**కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ**

తొర్రూరు మండలంలోని మాటేడు గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ తండ్రి సోమయ్య మరణించగా మాజీ మంత్రి దయాకర్ రావు గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా గోపాలగిరి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త అనమాల సారయ్య, నాంచారి మడూరు గ్రామానికి గిద్దె కంచు కృష్ణమూర్తి మరణించగా, వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

# దెబ్బతిన్న పంటల వివరాలు తక్షణమే అందించండి

**- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

- అక్షర దర్బార్ భూపాలపల్లి: అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లకు సంబంధించిన పూర్తి నివేదికలు సిద్ధం చేసి తక్షణమే అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల వల్ల ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. డిఆర్డీఏ, సహకార శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, మాయిచర్స్, టార్పాలిన్లు, గన్నీలు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని



సూచించారు. టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆర్డీఓ రవి, తహసీల్దార్లు, పాక్స్ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో ఎస్ఆర్ హైస్కూల్ విజయభేరి

అక్షర దర్బార్, పరకాల : బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో పరకాల ఎస్ఆర్ హైస్కూల్ విజయభేరి మోగించింది. 100% ఉత్తీర్ణత సాధించింది 600 మార్కులకు 583 మార్కులతో టి.హన్సిక చర్వి, శ్రీ వేదశ్రీ 579, సాత్విక 571, ఎండీ ఫైజెన్ అలీ 570 మార్కులు సాధించి పరకాల మండలంలో అత్యధిక మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. విద్యార్థులను చైర్మన్ వరదా రెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, చీఫ్ జోనల్ ఇంచార్జ్ మనోజ్ చౌదరి, ఓజియం లక్ష్మణ్, జోనల్ ఇంచార్జ్ శశిధర్, ప్రిన్సిపాల్ విజయ శ్రీ సన్మానించారు.




# నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**- రైతులను ఇబ్బందికి గురి చేస్తే కఠిన చర్యలు**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా**



అక్షరదర్బార్, జనగామ: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని చిల్పూర్ మండల పరిధిలోని రాజవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ధాన్యంలో తేమ శాతాన్ని, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మాధవీ లత, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ మధుసూదన్, ఎంఏఓ నజీరుద్దీన్, ఏపీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర పరామర్శ



అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లు వ్యాపారవేత్త రామిని శ్రీశైలం ఇటీవల పరమపదించగా గురువారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శ్రీశైలం ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. మృతుడి కుమారులు రామిని శ్రవణ్ కుమార్, రామిని శివకుమార్ ను పరామర్శించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్, చిటికెసి కృష్ణమూర్తి, రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వేములపల్లి లో క్రీడా శిక్షణ శిబిరాలు




అక్షర దర్బార్ మొగుళ్లపల్లి: వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామంలో గురువారం నుండి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ శిబిరాలు మే1 నుండి జూన్ 6 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో కోచ్ మహేశ్, ఇండియా కోచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.










# కార్మికుల ఐక్యతకు నిదర్శనం

# మే డే




- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ
- వరంగల్ లక్ష్మీపురం మార్కెట్ లో మేడే వేడుకలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేడుకలు

అక్షరదర్బార్, వరంగల్: దేశానికి వెన్నెముక శ్రామిక శక్తియని, వారి అవిశ్రాంత, అంకిత భావానికి ఐక్యత, పోరాటాలకు గుర్తింపుగా కార్మిక దినోత్సవం నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే 1) పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి లక్ష్మీపురం మార్కెట్ లో గురువారం ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు, మహిళా, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులకై పోరాడండి

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: కార్మికులందరూ తమ హక్కులకై నిరంతర పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఏఐటీయూసీ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలం కొండయ్య మేస్త్రి కోరారు. గురువారం వెంకటాపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల కోసం మరింత మెరుగైన ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) మండల కార్యదర్శి బుర్రి క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులు సకినాలకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, యనమల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో బైక్ ర్యాలీ

అక్షరదర్బార్, మంగపేట: మంగపేట మండలం రాజుపేటలో శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు పిండిగా నాగరాజు, ఉపాధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి హుస్సేన్ ఆధ్వర్యంలో మేడేను గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి రాజుపేట బస్ స్టాండ్ సెంటర్ లో జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు రవి, కార్మికులు బాలు, రమేష్, కృష్ణ,చెంచ య్య,రవి,సతీష్, వెంకటేష్, సత్యనారాయణ, సర్వేష్, కుమార స్వామి, సంతోష్, పుల్లా రావు, సలీమ్, శ్రీను, నాగ సమ్మయ్య, శివ పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లిలో..

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మేడే సందర్భంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో హమాలి సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శనిగరపు ఎర్ర భద్రయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, హమాలి సంఘం కార్మికులు గుడిమల్ల రమేష్, మంగళపల్లి సాంబయ్య, పంచాయతీ సిబ్బంది క్యాతరాజు రాజయ్య, సతీష్,ఆర్ఎంపీ డాక్టర్ దేశిని శంకర్ మాజీ ఉపసర్పంచ్ బాపూరావు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ తండా శ్రీను పడిదల ప్రకాష్ రావు పడిదల జగ్గారావు పాల్గొన్నారు,

## ఆత్మకూర్ మండలంలో..

అక్షర దర్బార్, ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం,నీరుకుల్లా, ఆత్మకూర్ గ్రామాలలో గురువారం మే డే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర మండలాధ్యక్షులు మంద రవి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల ఫలాలు అందరికీ అందాలి

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : కార్మిక చట్టాల ఫలాలు అందరికి సమానంగా అందినప్పుడే మే డే లక్ష్యం నెరవేరినట్టు అని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజు అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్, కాకతీయ హమాలీ యూనియన్ కార్యాలయాల వద్ద మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల ఆరోగ్యం, భద్రత, పెన్షన్ చాల ముఖ్యమైనవని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల , అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి , ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి జి. ప్రియాంక, సాయిలు, రమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చట్టాలను రద్దు చేయాలి

అక్షర దర్బార్,తొర్రూరు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికవర్గ ప్రయోజనాలను నష్టపెట్టే నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వర రావు, బోల్లం అశోక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 139వ మేడే సందర్భంగా గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో సీపీఐ, సీపీఎం, సిఐటియు, ఏఐటియుసి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు తమ్మెర విశ్వేశ్వర రావు, బొల్లం అశోక్, ఎండి.యాకూబ్, ఓమ బిక్షపతి, బందు మహేందర్, జమ్ముల శ్రీనివాస్, ఘనపురం లక్ష్మణ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులు

### -కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్,శాయంపేట : అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో నిరుపేద కార్మికులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పెంచిన దినసరి కూలి రూ.300 వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, దుబాస్ కృష్ణమూర్తి, మారేపల్లి రాజు, కట్టయ్య, బాసని రవి, మార్కండేయ, ప్రపంచ రెడ్డి,అక్కపాక రాజు, రాము, పరమేశ్వర్, రమేష్, కోల శీను, వీరన్న తదితరులు పాల్గొన్నారు

## మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి...

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో బీఆర్ఎస్ నాయకుడు నక్క చిరంజీవి ఆధ్వర్యంలో "మేడే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి మే డే జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆడప రాము, దామెర మొగిలి, శనిగరపు రజిని నవీన్ , కుంకుమేశ్వర టెంపుల్ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు , మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు గంట కళావతి, సోషల్ మీడియా నాయకులు బండి రమేష్ పాల్గొన్నారు.

## శ్రమను గౌరవిద్దాం.. శ్రమను గుర్తిద్దాం.

### తాడు రాష్ట్రసలహాదారుడు కుమార్..

అక్షరదర్బార్,దుగ్గొండి, కార్మిక కర్షకలను కాపాడుకుంటూ శ్రమను గుర్తించాలని తాడు రాష్ట్రసలహాదారుడు శానబోయిన రాజ్ కుమార్ అన్నారు. గురువారం గిర్నిబావి సెంటర్లో తాడు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి తాడు రాష్ట్ర సలహాదారుడు రాజ్ కుమార్ మే డే జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాడు గౌరవాధ్యక్షులు నరసింహ, కార్యదర్శి దండు రాజు, గైని భాస్కర్ దుగ్గొండి మండలంలో అడ్డాల అధ్యక్షులు తెప్ప శంకర్ , పొగాకు దేవేందర్, గోవిందు అశోక్, రవి చందర్ , ఎండీ పాషా, చల్ల సురేష్, బుర్రి రాజేందర్, ఆటో డ్రైవర్లు వాసం రాజు, సాంబమూర్తి, శివ, దయాకర్, ప్రశాంత్, సతీష్, పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో..

అక్షర దర్బార్, నర్సంపేట : చికాగో అమరవీరుల త్యాగాలతో ఎగుర వేసిన పోరాట పతాకం ఎర్రజెండా లు ఎత్తిపెట్టాలని ఏఐఎఫ్టీయూ (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం కార్మికులను కోరారు. గురువారం నర్సంపేట పట్టణంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఈర్ల పైడి, ఎల్లన్న, రామ్ చందర్, భూమా అశోక్ , యాకన్న, రోట్టి శ్రీను, మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, రమేష్, గడ్డం శీను, పోషాలు, పుల్లన్న, బొల్లి శ్రీను, లక్ష్మన్న, చందర్, బాస రాజేందర్, మొగిలి, రవి, లచ్చి బాబు, గాదం రవి, రాజు, స్వామి, ఈర్ల రాజు, బద్రు, పరమేష్, వీరన్న రాజు, రవి, రమేష్, లింగన్న, చంద్రమౌళి, బాబు, రాములు, కిషన్, దేవన్న, యాకయ్య, రాధిక, రాజ్ కుమార్ సతీష్, చిరంజీవి, శివరాత్రి కుమార్, ఎల్ కంటి కుమార్ పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ ఆపాలి

- ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు తాటి నాగరాజు

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కర్రెగుట్టలో చేపట్టిన కగార్ ఆపరేషన్ నిలిపివేసి ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తాటి నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్లో చేసినటువంటి ఏజెన్సీ ప్రాంత పేసా చట్టం, అటవి హక్కుల చట్టాలు, ఎల్టీఆర్,1/70 చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ కర్రెగుట్టలోని ఖనిజ సంపదను కగార్ ఆపరేషన్ పేరుతో కార్పొరేట్ కంపెనీల బడాబాబులు ఆదాని అంబానీలకు కేంద్ర ప్రభుత్వం దోచిపెట్టడానికే చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో తెలంగాణ రాష్ట్ర భూభాగంలో కేంద్ర బలగాల సహాయంతో కగార్ ఆపరేషన్ చేపట్టి హెలికాప్టర్ల ద్వారా బాంబుల వర్షం కురిపిస్తూ నిత్యం ఆదివాసులను భయాందోళనకు గురి చేస్తున్నారంటూ మండిపడ్డారు. కగార్ ఆపరేషన్ ని వెంటనే నిలిపివేసి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పీర్ల మల్లికార్జున్ రావు, శ్యామల వెంకటేశ్వర్లు, బొగ్గుల సమయ్య, ఊయిక గోపి, శ్యామల వంశీ, కనితి శేషు, సారయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







## ఇచ్చిన హామీలకు
# కట్టుబడి ఉన్నాం

- ఐటీ మినిష్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ధన్వాడ లో ఇందిరమ్మ ఇండ్లకు శంకస్థాపన

అక్షర దర్బార్, కాటారం :ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామని ఆనాడు హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీ మేరకు మా ప్రభుత్వం దశలవారీగా స్థలాలున్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తునట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.గురువారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు మొదటి విడతలో 1733 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమాన్ని మొదలు పెట్టి దిగ్విజయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలని కన్న కలలు గత 10 సంవత్సరాలలో నెరవేరలేదని అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేయకపోవడంతో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూశారని అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇంటి స్థలాలు ఉండి ఇండ్లు లేని వారిని ఎంపిక చేశామని మంత్రి వివరించారు. ఇండ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. నిర్మాణంలో ఎప్పటికప్పుడు ఇండ్ల ప్రగతి ఫోటోలు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, తప్పుడు ఫోటోలు పోస్ట్ చేస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏఐ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం 400 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు పరిమితి ఉందని, కొలతలు పెంచడానికి అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో కులగననను పూర్తి చేశాం తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులగణన కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసామని తెలిపారు.ఎన్ని విమర్శలు ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆలోచన చేసిన విధంగా ప్రభుత్వం లెక్క చేయక, ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని చూసిన వాళ్ళు లబ్దిపొందాలని చూడటం అవివేకమని ఆయన స్పష్టం చేశారు. సర్వే కార్యక్రమం విజయవంతంగా ముగిసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా సర్వే చేయుటకు సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం గ్రామాన్ని కలియాతిరుగుతూ ఏమ్మా పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను హైదరాబాద్, ఢిల్లీకి పంపిస్తానని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా అవగహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడి లోకిలాల్, డీఆర్డీఓ నరేష్, డీపీఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలిం గు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఎంపీఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా
# ఎస్ఆర్ఆర్ పౌండేషన్

అక్షర దర్బార్,తొర్రూరు: మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనపురం సోమయ్య ఇటీవల వడదెబ్బతో మరణించగా, వారి చిత్రపటానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదవ రెడ్డి, ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ తొర్రూరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిరణ్, ముఖ్య నాయకులు మురళి కృష్ణ రెడ్డి, వెంకన్న, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో లిటిల్ ప్లవర్
# విద్యార్థుల విజయభేరి

**జిల్లా టాపర్ గా నిలిచిన పాఠశాల విద్యార్థిని నవ తేజస్విని**

అక్షర దర్బార్,తొర్రూరుపదో తరగతి ఫలితాల్లో స్థానిక లిటిల్ ప్లవర్ హైస్కూల్ విజయభేరి మోగించింది. పాఠశాల విద్యార్థిని మహంకాళి నవ తేజస్విని 588 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచింది. మొత్తం 96 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 18 మంది విద్యార్థులు 550 కు పైగా మార్కులు సాధించగా, 58 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచారు. 588 మార్కులతో జిల్లా టాపర్ గా నిలిచిన నవ తేజస్వినికి పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అత్యధిక మార్కులతో పాఠశాల అత్యుత్తమంగా నిలవడంతో స్థానికులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, డైరెక్టర్లు ఎర్ర సంపత్, నాగిరెడ్డి, సునీత, ఉపాధ్యాయులు ఓం ప్రకాష్, మురళీకృష్ణ, యాకూబ్, సైదులు, భాస్కర్, రమేష్, మధు, రామ్మూర్తి, శ్రీహరి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన తాగునీరు
# సరఫరా చేయాలి

*ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

*హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యా



అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లాలోని ప్రతి గ్రామం, ఆవాసాలకు పరిశుభ్రమైన తాగునీరును సరఫరా చేయాలని, అందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట్ల అద్దె ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. జీడబ్ల్యూఎంసి పరిధిలో కూడా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలు, ఆవాసాలలో తాగునీరు సరిగా సప్లై అవుతుందా లేదా అనేది చూడాలన్నారు. నీటిట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ సరిగ్గా జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు వేగంగా చేయాలన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915